గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 20-11-2020**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-11-20 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2020-11-21 | 2020-11-22 | 2020-11-23 | 2020-11-24 | 2020-11-25 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 3.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.9 | 32.1 | 31.7 | 31.2 | 31.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.6 | 19.9 | 20.9 | 21.8 | 22.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 80 | 85 | 83 | 82 | 88 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 51 | 48 | 50 | 66 | 69 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.6 | 9.0 | 9.8 | 11.8 | 16.1 |
| గాలి దిశ (డిగ్రీ) | 68 | 68 | 68 | 68 | 63 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 5 | 8 | 8 | 7 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉండి గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

పొడి వాతావరణం ఉన్నందున డ్రం సీడర్ తో నేరుగా వరి విత్తే రైతులు విత్తన శుద్ధి చేసి విత్తుకోవచ్చు.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. (లేదా) మాంకోజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా విత్తుకోవాలి. • 15-25 రోజుల వయసులో ఉన్న వేరుశనగలో రసం పీల్చు పరుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| కంది | • పూత మొదలయ్యే దశలో ఉన్న కంది పంటలో కాయ తొలుచు పురుగు నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి |
| మైజ్ | • ప్రస్తుత వాతావరణంలో మొక్కజొన్న మరియు గడ్డి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్రోరాంత్రినిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వ లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. |
| టమోటా | • టమోట పంటలో సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| ములగ | ప్రస్తుత వాతావరణం మునగ పంటలో గొంగళి పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్వినాల్ ఫాస్ 2 మి.లీ./కిలో విత్తనానికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయవలెను. ఫిరమోన్ ట్రాప్స్ ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. పురుగు ఉధృతిని బట్టి నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |